RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు        చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ


RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సీ ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 168 పేజీలు: 08 బుధవారం03డిసెంబర్2025




# ప్రతిపక్ష నేతగా రాహుల్ ఫెయిల్

ప్రజా గొంతుక డెస్క్ జాతీయస్థాయిలో ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ పార్టీ ఘోరంగా విఫలమైందని, బీజేపీకి ప్రత్యా మ్నాయంగా ఎజెండా, మాడల్‌ను దేశానికి అందించడంలో ఆ పార్టీ ఫెయిల్ అయిందని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ అతిపెద్ద బలంగా మారారని ఎద్దేవాచేశారు. నెహ్రూ, ఇందిరా గాంధీ తర్వాత దేశంలో కాంగ్రెస్ సాధించిందేమీ లేదని, మరోవైపు రాహుల్ గాంధీకి దేశ భవిష్యత్తుపై దీర్ఘకాల విజన్ లేదని ధ్వజమెత్తారు.



## 5 వేల ఈవీ ఛార్జింగ్ స్టేషన్ లు

ప్రజా గొంతుక డెస్క్ ఐదేళ్లలో అన్ని ఆర్టీసీ బస్సులను ఈవీలుగా మార్చాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. అలాగే త్వరలోనే వెయ్యి ఈవీ బస్సుల్ని కొనుగోలు చేయాలన్నారు. దీంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా 5 వేల ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ పంపిణీ సంస్థలు నాన్ టారిఫ్ ఆదాయం పై దృష్టి పెట్టాలని సీఎం సూచనలు చేశారు.కాలుష్యానికి అడ్డుకట్ట వేసేందుకు ఐఐటీ బృందంతో అధ్యయనం చేయించాలన్నారు.




## రామయ్య సాక్షిగా జిల్లా అభివృద్ధి బాధ్యత

ప్రజా గొంతుక డెస్క్ భద్రాద్రి రాముల వారి సాక్షిగా ఖమ్మం జిల్లా అభివృద్ధి బాధ్యత తనదని, మంచి పాలన అందిస్తున్నామని, మంచి పాలన ఉంటే ఉచిత కరెంటు, రేషన్ కార్డుల పంపిణీ, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ చీరలు వంటివి వస్తాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వివరించారు.కృష్ణా, గోదావరి జలాలతో ఖమ్మం జిల్లా పొలాల్లో సిరులు కురిపించాలని తమ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందన్నారు. ఖమ్మం జిల్లాలో సాగు నీటి ప్రాజెక్టులు పదేళ్లు నిర్లక్ష్యానికి గురయ్యాయని, గత పాలకులకు కమీషన్లు కురిపించాయి తప్ప నీళ్లు పారలేదని విమర్శించారు. తెలంగాణకు తాను సీఎంగా ఉన్నప్పటికీ ఖమ్మం జిల్లా మంత్రులు భట్టి, పొంగులేటి, తుమ్మల అనుకుంటే ఏమైనా జరుగుతుందంటూ జిల్లా అభివృద్ధికి నిధులు, అనుమతులు మంజూరు చేసే బాధ్యత తనదని హామీ ఇచ్చారు.

## త్వరలో ప్రపంచ యుద్ధం వస్తుంది



ప్రజా గొంతుక డెస్క్ బిలియనీర్ ఎలాన్ మస్క్ సంచలన వ్యాఖ్యలు చేశారు.మరో ఐదు పదేళ్లలో ప్రపంచ యుద్ధం జరగొచ్చని జోస్యం చెప్పారు. ఎందుకు యుద్ధం వస్తుంది ఎలా వస్తుంది అనే అంశాలపై స్పష్టత లేకుండా ఓ పోస్ట్ లో తన అభిప్రాయాన్ని చెప్పడం ఇంటర్నెట్ లో సంచలనంగా మారింది.




## వీధి కుక్కలపై సుప్రీం ఆదేశాలను పాటించాలి

ప్రజా గొంతుక డెస్క్ వీధి కుక్కల విషయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలు కచ్చితంగా పాటించాలని రాష్ట్ర హైకోర్టు అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.హైదరాబాద్‌లో వీధి కుక్కలు లేకుండా అధికారులు పూర్తిగా నిర్మూలిస్తున్నారని.. అలా చేయాలని సుప్రీంకోర్టు చెప్పలేదని పేర్కొంటూ జంతు సంరక్షణ, సహాయ సంఘం(ఆస్రా) అధ్యక్షురాలు గౌరీ వందన హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

## తెలంగాణకు పెట్టుబడుల వర్షం

ప్రజా గొంతుక డెస్క్ దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రం భారీ పరిశ్రమలకు నిలయంగా మారనుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఈ నెల 8, 9 తేదీల్లో ఫ్యూచర్‌సిటీలో నిర్వహిస్తున్న గ్లోబల్ సమ్మిట్‌కు దేశ విదేశాల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు తరలి వస్తున్నారని, సమ్మిట్ వేదికగా రాష్ట్రంలో అభివృద్ధి సంస్థల ఏర్పాటుకు పెట్టుబడుల వర్షం కురుస్తుందని పేర్కొన్నారు.జేఎస్‌డబ్ల్యూ డిఫెన్స్.. హైదరాబాద్‌లో మానవ రహిత డ్రోన్ల తయారీ యూనిట్‌ను నెలకొల్పబోతున్నట్టు ప్రకటించింది.వచ్చే ఏడాది చివరినాటికి అందుబాటులోకి రానున్నట్టు ఈ యూనిట్‌లో 300 యూనిట్ల మానవ రహిత డ్రోన్ల సామర్థ్యం కలిగివుండనున్నది. ఈ యూనిట్‌లో తయారుకానున్న డ్రోన్లను దేశీయ భద్రత దళాలతోపాటు ఇతర దేశాలకు ఎగుమతి చేయనున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం కంపెనీ చేతిలో 500 మానవ రహిత డ్రోన్ల ఆర్డర్లు ఉన్నాయి.



## వరివల్ల డయాబెటిస్ వస్తుంది

ప్రజా గొంతుక డెస్క్ వరి పంట వేస్తే.. కొనేవారే ఉండరు. ఒక పంట తప్పదు కాబట్టి వరి వేద్దాం.. మరో పంట మారుద్దాం. మెట్ట ప్రాంతాల్లో ఆదాయం వచ్చే పంటలు వేసుకోవాలి..' అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతులకు సూచించారు. ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం గోపీనాథపట్నంలో సోమవారం జరిగిన ప్రజావేదికలో ఆయన మాట్లాడారు. వరి వల్ల షుగర్ (డయాబెటిస్) వస్తుందన్నారు. రైతులు వాణిజ్యపంటల వైపు మరలాలని పేర్కొన్నారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం03
డిసెంబర్2025

# 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు పూర్తిగా నిష్పాక్షికంగా, చట్టబద్ధంగా జరిగేందుకు



-ప్రతి అధికారి పూర్తి బాధ్యతతో విధులను నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ కుమార్ ఆదేశించారు జోగులాంబ గద్వాల జిల్లా మంగళవారం ఐడీఓసీ సమావేశం హాల్ నందు గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఫేస్ 2 రిటర్నింగ్ అధికారులకు( స్టేజి-2) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆదేశించారు. అధికా రులు సూచనల పుస్తకంపై పూర్తి అవగాహన కలిగి ఉండి, నియ మాలను పాటించాలన్నారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, భద్రత, వెబ్‌కాస్టింగ్, సౌకర్యాలపై అధికారులు ప్రత్యక్ష పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.పోలింగ్ సిబ్బందికి సమగ్ర శిక్షణ ఇవ్వడంతో పాటు,పోలింగ్‌కు ముందురోజు రిటర్నింగ్ అధికారులు అన్ని ఎన్నికల సామగ్రిని ప్రెసిడింగ్ అధికారులకు సక్రమంగా అందించేలా పర్యవేక్షించాలని సూచించారు. పోలింగ్ కేంద్రం చుట్టూ 100 మీటర్ల పరిధిలో ప్రచారం నిషేధమని, భద్రత,ఓటర్ల సదుపాయాలు సక్రమంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. ఫేజ్%–%2 అధికారులు పోస్టల్ బ్యాలెట్‌ను దరఖాస్తు చేసుకో వాలని,వారికి 10వ తేదీన ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు మండల ప్రధాన కార్యాలయ స్థాయి సౌకర్య కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం అందుబాటులో ఉంటుం దని తెలిపారు.సంబంధిత ఎంపీడీఓ ఆయా గ్రామ పంచాయతీలకు పోస్టల్ బ్యాలెట్‌లను పంపిస్తారని తెలిపారు.పోలింగ్ రోజు ఉదయం 7:00 గంటలకు పోలింగ్ ప్రారంభమై మధ్యాహ్నం 1:00 గంటకు ముగుస్తుందని,ఆ సమయానికి ముందు క్యూలో నిల్చుని ఉన్న ఓటర్లకు మాత్రమే ఓటు వేసే అవకాశం కల్పించాలని ఆయన ఆదేశించారు. పోలింగ్ సమయంలో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే పోలీసులకు, ఎంపీడీఓలకు సమాచారం ఇవ్వాలన్నారు. పోలింగ్ పూర్తయ్యాక ప్రెసిడింగ్ అధికారి బ్యాలెట్ బాక్స్‌ను పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో సీల్ చేసి, సంబంధిత పత్రాలతో రిటర్నింగ్ అధికారికి అప్పగించాలని పేర్కొన్నారు. రిటర్నింగ్ అధికారులు వీటిని ప్రతి వార్డు వారీగా భద్రపరచాలని ఆదేశించారు. కౌంటింగ్ అదే రోజు మధ్యాహ్నం 2:00 గంటలకు ప్రారంభమవుతుందని, ముందుగా పోస్టల్ బ్యాలెట్ పేపర్లను నియమావళి ప్రకారం లెక్కించాలని పేర్కొన్నారు. తర్వాత వార్డ్ మెంబర్ బ్యాలెట్ పత్రాలను పోలింగ్ స్టేషన్ వారీగా, ప్రతి అభ్యర్థికి వచ్చిన బ్యాలెట్‌లను 25 పత్రాల బండిల్స్‌గా వేరు చేసి లెక్కించాలని, చెల్లని పత్రాలను స్పష్టంగా గుర్తించి ఆర్.ఓ వద్ద ఉంచాలని తెలిపారు. అన్ని వార్డుల లెక్కలు పూర్తయ్యాక సర్పంచ్ బ్యాలెట్ పత్రాలను అభ్యర్థుల వారీగా లెక్కించాలని అన్నారు. సమాన ఓట్లు వచ్చినప్పుడు డ్రా ఆఫ్ లాట్స్ ద్వారావిజేతనునిర్ణయించాలన్నారు. అన్ని ఫలితాలను టీ-పోల్ సాఫ్ట్‌వేర్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. సర్పంచ్, వార్డ్ మెంబర్ ఎన్నికల ఫలితాలు ప్రకటించిన రోజే,ఫార్మ్-%×% నోటీసుతో సమావేశం ఏర్పాటు చేసి ఉపసర్పంచ్ ఎన్నికను నిర్వహించాలని అన్నారు. ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఎన్నికలను పూర్తిగా నిష్పాక్షికంగా,శాంతియుతంగా,చట్టబద్ధంగా నిర్వహించాలని సూచించారు.ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ పీపీటీ ఆధారంగా సమగ్రంగా శిక్షణ అందించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,డిపిఓ శ్రీకాంత్,ఎన్నికల ట్రినింగ్ నోడల్ అధికారి రమేష్ బాబు,మాస్టర్ ట్రైనర్స్,రిటర్నింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## బి ఆర్ ఎస్ నాయకులతో ప్రత్యేక సమావేశం

సర్పంచ్ అభ్యర్థి దేవేందర్‌లినాయక్ ప్రజా గొంతుక లిప్రతినిధి "జి రమేష్ నాయక్‌డిసెంబర్ 02 చిల్పూర్ కొండాపూర్ లో జరిగే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వన్ని బుద్ధి చెప్పాలంటే రాబోతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బి ఆర్ ఎ స్ అభ్యర్థులను ఘన విజయంతో గెలిపించాలని కొండాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ లోడెం రజిత రవీందర్ పిలుపునిచ్చారు చిల్పూర్ మండలంలోని దాదాపు ఉన్న అన్ని గ్రామలలో బి ఆర్ ఎస్ జెండా ఎగరడమే లక్ష్యంగా యువత ముందుకొచ్చి కాంగ్రెస్ ఇచ్చిన దొంగ హామీలలకు బుద్ధి చెప్పాలని అన్నారు ఈ కార్యక్రమంలో కొండాపూర్ గ్రామ అధ్యక్షుడు గాలి ప్రవీణ్ కూరపాటి దేవేందర్ పోతన రాజు గౌరగళ్ళ రాజుమాజీ వార్డు సభ్యుడు భూక్యా వీరన్న వాంకుడోత్ తిరుపతి గుగులోతు రాము మరియు బి ఆర్ ఎ స్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు



## అన్నా అంటే నేను ఉన్నఅని భరోసానిస్తా

అందరి సహకారంతో గ్రామ అభివృద్ధి ....ఊట్లపల్లి సర్పంచ్ అభ్యర్థిగా.... కొనకంచి శేఖర్ రావు నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:02 అన్నా అంటే..నేను ఉన్న అంటూ ప్రతి వ్యక్తికి భరోసానిస్తానని మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామ సర్పంచిగా నామినేషన్ వేసిన కొనకంచి శేఖర్ రావు అన్నారు.నామినేషన్ అనంతరం .మంగళవారం ఆయన బిజెపి తెలుగుదేశం సిపిఎం మద్దతుతో నామినేషన్ వేశారు. మాట్లాడారు గ్రామ అభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తామన్నారు ప్రాధాన్యత క్రమంగా అభివృద్ధి పనులు చేస్తూ ప్రభుత్వ పథకాన్ని ప్రతి ఇంటికి దరిచేరుస్తా గ్రామంలో రోడ్లు వీధిలైట్లు దేవాలయాల అభివృద్ధి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు పట్టణంలో నివసిస్తున్న తరహాలో గ్రామాన్ని అభివృద్ధిని చేసి చూపిస్తా యువతకు ఉపాధి మహిళలకు భరోసా రైతన్నలకు అండగా . కూలీలకు వెన్నుగ ఉంటాను గ్రామ పెద్దలు మహిళా సంఘాలు యువజన సంఘాలు అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు తనకు ఓటు వేసి తన వెంట నడవాలని అండగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో నల్లమోతు సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు



## రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా

-అయిజమండలముగొనుపల్లిగ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి గా -బీజేపీ బలపరచిన %-%నారమ్మా నామినేషన్ చేయడమైనది ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ యాస్.రామచంద్రారెడ్డిమాట్లాడుతూ..గ్రామాల్లో సిసి రోడ్లు, వీధి లైట్లు,వైకుం ఠధామాలు ,రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనాలు, మరుగుదొడ్లు ఇలా అన్ని కేంద్ర ప్రభుత్వం నిధులతోనే అభివృద్ధి జరుగుతున్నాయని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది.రోడ్లు చెడిపో యాయి, నీటి సమస్యలు ఎక్కువ య్యాయి, డ్రైనేజ్ వ్యవస్థ పూర్తిగా దెబ్బతింది.కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను కూడా సరైన రీతిలో వినియోగించడంలో విఫలమైంది.ముగోను పల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థు లను గెలిపించండి" అని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడికొండ భీమ్ సేన్ రావ్.ముగోనోపల్లిపరశురాముడు. లక్ష్మణ్ గౌడ్. బెల్లంకొండ నాగరాజు. శశి. నర్సన్ గౌడ్. ఖుషి. తదితరులు పాల్గొన్నారు.




## తల్లాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని కల్లూరు సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు త్వరలో జరగబోయే స్తానీక ఎన్నికల నేపద్యంలో తల్లాడ మండలపరిషత్ కార్యాలయాన్ని కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు సత్తుపల్లి నియోజకవర్గంలో మూడో విడత నామినేషన్లు ఎన్నికల నిర్వహణ అధికారులు పగడ్బంధిగా నిర్వహించాలని ఆదేవిదంగా నామినేషన్ పత్రాల సమర్పణ సమయంలో ఎవరైనా అబ్యార్డీ నామినేషన్తో పాటు కుల దృవీకరణ పత్రం బదులుగా గెజిటెడ్ డిక్లరేషన్ సమర్పించిన ఆంగికరించాలని చెప్పారు తదితర వివరాలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో డీఎల్పీఓ కల్లూరు ఎంపిడివో సురేష్ ఎమ్మార్వో కరుణాకర్ ఈవో కృష్ణారావ్ తదితరులు పాల్గొన్నారు

## తల్లాడ మండలం మల్లవరం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ఈనెల 4వ తారీఖున నామినేషన్ వేయబోతున్న మల్లవరం గ్రామస్తులు ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి .కిరణ్ కుమార్.



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు మల్లవరం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ బరిలో కిరణ్ కుమార్ కటికి. తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షత హోదాలో మల్లవరం గ్రామంలో తల్లాడ మండలంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ ఆదేశానుసారం అనేక కార్యక్రమాలు చేపట్టి సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ గారి విజయం కొరకు మరియు మల్లవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ కొరకు ప్రత్యేకమైన పాత్ర పోషించిన వారిలో కటికి కిరణ్ కుమార్ చాలా ప్రముఖుడు. మల్లవరం గ్రామ ప్రజలు ఆదేశానుసారం ఈ నెల 4వ తారీఖున కటికి కిరణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ తరపు నుంచి నామినేషన్ వేస్తున్నట్లు మల్లవరం గ్రామ ప్రజలు తెలియజేసినారు.బిలి

## తల్లాడ మేజర్ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ



సర్పంచ్ అభ్యర్థి బరిలో తల్లాడ పట్టణానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి గారు.ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి గారు ఈనెల 4వ తారీఖున తల్లాడ మేజర్ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ నుంచి సర్పంచుకు నామినేషన్ వేసేందుకు సిద్ధమైనారు . ఎన్నో సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీ కోసం మరియు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు క్రమం తప్పకుండా పార్టీ కార్యక్రమాలు నిర్వహించి కాంగ్రెస్ పార్టీ పెద్దలనుంచి మహోన్నతమైన పేరు ప్రఖ్యాతులు సాధించిన వారు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి గారు. సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు టిపిసిసి జనరల్ సెక్రటరీ శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ గారి గెలుపు పాత్రలో ప్రత్యేకమైన కృషి చేశారు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి గారు. ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ తరఫునుంచి ఎంపీటీసీగా గెలిచి ప్రజల మనసును గెలుచుకున్న పెద్దాయన బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి గారు. తల్లాడ మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి దగ్గుల రఘుపతి రెడ్డి గారి పేరు ప్రపోజల్లో ఉండగానే పలువురు ఆనందం వ్యక్తం చేస్తూ వారికి ముందుగానే శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## 5న జరిగే సీఎం సభ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి





ఎస్పీ సన్ ప్రిత్ సింగ్ డీసీపీ అంకిత్ కుమార్ ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట టౌన్ నర్సంపేట పట్టణంలో ఈనెల 5న జరిగే సుమారు 1,000 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు శంకుస్థాపనలు చేయుటకు విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి హెలిక్యాప్టర్ ల్యాండింగ్, మరియు భారీ బహిరంగ సభ స్థలాలను జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, డీసీపీ అంకిత్ కుమార్ తో కలిసి పరిశీలించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి కార్యక్రమంలో ఏసీపీ పున్నం రవీందర్ రెడ్డి, %ాదీ% ఏసీపీ జితేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కాట భాస్కర్, టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, డాక్టర్ పులి అనిల్, నర్సంపేట %ూాజూ% చైర్మన్ బొబ్బల రమణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, మాజీ కౌన్సిలర్ ఓర్సు అంజలీ, గంధం నరేష్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లగౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, మాజీ %ూాజూ% వైస్ చైర్మన్ పాలాయి రవికుమార్, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, పబ్బతి సతీష్ రెడ్డి, పోతారబోయిన చంద్రమౌళి, బాణాల శ్రీనివాస్, మేరుగు కిరణ్, గద్ద అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# మున్సిపల్ కార్మికుల భద్రతకు వివిధ ప్రభుత్వ బీమా పాలసీలు



మున్సిపల్ కమిషనర్ టి.రమేష్ ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్/ రిపోర్టర్ నూక రాందాసు మున్సిపల్ కార్మికుల భద్రత కోసం వివిధ ప్రభుత్వ బీమా పాలసీల ద్వారా భద్రత కల్పిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ టి.రమేష్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రభుత్వం ఇండియ పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ద్వారా అందించే వివిధ పాలసీల పై కార్మికులకు పెద్దపల్లి పోస్టల్ బ్రాంచ్ మేనేజర్ పి మోహన్ సాయి తో కలిసి అవగాహన కల్పించారు. ప్రభుత్వం పోస్ట్ ఆఫీస్ ల ద్వారా మూడు స్కీముల ను కల్పించిందని 549 రూపాయలతో పాలసీ పొందితే యాక్సిడెంట్ డెత్ తో పాటు శాశ్వత అంగవైకల్యం పొందిన వారికి పది లక్షలు ప్రమాద బీమా కల్పిస్తుందని కాళ్లు చేతులు కోల్పోయిన వారికి సైతం పది లక్షల రూపాయలు అందించడంతో పాటు వైద్య ఖర్చులకు 60 వేల రూపాయలను అందిస్తుందని బాధితుల కుటుంబంలోని ఇద్దరూ పిల్లల చదువుల ఖర్చులకు లక్ష రూపాయలు అందిస్తుందని రవాణా సౌకర్యం చార్జీలను 25 వేల రూపాయలు అందించడంతోపాటు అంత్యక్రియలకు సైతం డబ్బులను అందించే సదుపాయం కల్పించిందని తెలిపారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన ద్వారా 436 రూపాయలు చెల్లిస్తే ఏలాంటి మృతి చెందిన వారి కైనా రెండు లక్షల రూపాయలు అందిస్తుందని కేవలం ఒక్క వారం రోజుల్లోనే డబ్బు చేతికి అందేలా ఈ పాలసీ ఉంటుందని తెలిపారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ద్వారా 20 రూపాయలు చెల్లిస్తే రెండు లక్షలు వర్తిస్తాయని పేర్కొన్నారు. కార్మికులకు 549 రూపాయల పాలసీని మున్సిపల్ చెల్లిస్తుందని కార్మికులు 460 రూపాయలు చెల్లించి ఇతర పాలసీలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్ ఏ ఈ రాజ్ కుమార్ ,సిబ్బంది, కార్మికులు పోస్టల్ ఉద్యోగులు పాల్గొన్నారు.



# మల్దకల్ సందర్శించిన హంపి పీఠాధిపతి

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని కర్ణాటకలోని హంపి పీఠాధిపతులు విరూపాక్షి విద్యారణ్య భారతిస్వామి మంగళవారం సంద ర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్వామి మాట్లా డుతూ మానవసేవయే మాధవసేవగా ప్రతి ఒక్కరూ భావించాలని ఆ భగవం తుడు ఏ రూపంలో ఉన్న భక్తులను అనుగ్రహిస్తారని తెలిపారు. ఇందుకు తగిన రెండు దృష్ట్యాంతాలను స్వామి వారు భక్తులకు వివరించారు. అనంతరం స్వామీజీని ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు ఈవో సత్య చంద్రారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భక్తులను స్వామీజీ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు చంద్రశేఖర రావు బాబురావు మధు సూదన్ రెడ్డి ఆర్యవైశ్య సంఘం నాయ కులు నాగరాజు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బి ఆర్ ఎస్ పార్టీలో చేరిన జోజిపేట గ్రామానికి చెందిన బాధవత్ భరత్.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ), 02 డిసెంబర్ 2025. చెన్నారావుపేట మండల పార్టీ కార్యాలయంలో , మండల పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న , మండల ఎన్నికల ఇంచార్జ్ జక్క అశోక్ ఆధ్వర్యంలో జోజిపేట గ్రామ కాంగ్రెస్ పార్టీకి చెందిన బాధవత్ భరత్ నేడు బి ఆర్ ఎస్ పార్టీ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా బి ఆర్ ఎస్ తీర్థం పుచ్చుకున్నాడు.మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జోజిపేట బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు బాలజోజి , చెన్నారావుపేట గ్రామ మాజీ సర్పంచ్ కుండే మల్లయ్య, మండల కార్యదర్శి సాధు నర్సింగరావు, నాయకులు రాసమళ్ళ సతీష్, గోడిశాల సురేందర్, కంకల రాజు తదితరులు పాల్గొన్నారు.

## అన్నను రోకలిబండతో కొట్టి చంపిన తమ్ముడు

# అరెస్ట్.కుటుంబ కలహాలతో హత్య



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్మంచిర్యాల జిల్లా మంగళవారం మందమర్రి. కుటుంబ కలహాలు విషాదంగా మారాయి. ఇంటిలో తరచూ జరుగుతున్న గొడవలు, అన్నదమ్ముల మధ్య వైరం తీవ్రమై చివరకు హత్యకు దారితీసింది. మందమర్రిలో డిసెంబర్ 1వ తేదీ రాత్రి జరిగిన ఈ ఘటనలో, సొంత అన్నను తమ్ముడు రోకలి దుడ్డుతో కొట్టి చంపాడు. హత్యకు పాల్పడిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు.ఘటన వివరాలు:పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.మందమర్రికి చెందిన మెంద్రపు కుమార్ (34) కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఇతని పెద్ద అన్న మెంద్రపు గోపాల్ (40). వీరిరువురు పక్కపక్క గదుల్లో నివసిస్తున్నారు. గోపాల్ తరచుగా మద్యం సేవించి ఇంట్లో గొడవలు సృష్టించేవాడు.గోపాల్ అతని భార్య గంగా వేధింపుల కారణంగానే, కుమార్ భార్య చంద్రకళ సుమారు ఏడాది క్రితం తమ కుమార్తెతో సహా పుట్టింటికి వెళ్లిపోయిందని,తన భార్య వెళ్లిపోవడానికి అన్న గోపాలే కారణమని కుమార్ కక్ష పెంచుకున్నాడు. దీనికి తోడు, ప్రతిరోజు ఇద్దరు అన్నదమ్ములు గొడవలు పెట్టుకునేవారు.డిసెంబర్ 1వ తేదీ రాత్రి 7:45 గంటల సమయంలో అన్న గోపాల్ వచ్చి కుమార్ గదిలో మళ్ళీ గొడవ పడ్డాడు. దీంతో కోపం పెంచుకున్న కుమార్, ఇంట్లో ఉన్న రోకలి దుడ్డు తీసుకుని అన్న గోపాల్ తలపై రెండుసార్లు గట్టిగా కొట్టాడు. తీవ్ర రక్తస్రావంతో గోపాల్ అక్కడికక్కడే మరణించాడు. ఇట్టి సంఘటన పైన మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ కేసు నమోదు చేయగా, దర్యాప్తు అధికారి అయిన మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, నేరస్థలాన్ని పరిశీలించి సంఘటన జరిగిన విధానాన్ని తెలుసుకొని, గోపాల్ మృతదేహానికి పంచనామా నిర్వహించారు.పరారీ... ఆపై అరెస్టు:ఘటన తర్వాత, కుమార్ భయపడి పారిపోగా, అతడిని ఈరోజు పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా అతడు తన నేరాన్ని ఒప్పుకోవడంతో, రిమాండ్ కు తరలించినట్లు మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి తెలిపారు.

# వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 02 డిసెంబర్ 2025.



నర్సంపేట శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మరియు నర్సంపేట మండల కమిటీ, గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పాత ముగ్ధంపురం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ననుమాస కర్ణాకర్ ని సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరచడం జరిగింది.కావున పార్టీ శ్రేణులు , కార్యకర్తలు ముఖ్య నాయకులు, అందరూ కలిసి గెలిపించాలని ఎం ఎల్ ఏ పార్టీ కార్యకర్తలకు సూచనలు చేయడం జరిగింది



# రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల లో దామ పద్మావతి లక్ష్మీ నారాయణ, పెదొడ్డి గ్రామంలో రెడ్డప్ప ,మద్దెలబండ రాంబాబు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి గా బీజేపీ బలపరచిన అభ్యర్థి నామినేషన్ వేయడమైనది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ జోగులాంబ గద్వా ల జిల్లా అధ్యక్షుడు రామాంజనే యులు మాట్లాడుతూ..గ్రామాల్లో సిసి రోడ్లు, వీధి లైట్లు,వైకుంఠ ధామాలు ,రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనాలు, మరుగుదొడ్లు ఇలా అన్ని కేంద్ర ప్రభుత్వం నిధులతోనే అభివృద్ధి జరుగుతున్నాయని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది.రోడ్లు చెడిపో యాయి, నీటి సమస్యలు ఎక్కు వయ్యాయి, డ్రైనేజ్ వ్యవస్థ పూర్తిగా దెబ్బతింది.కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను కూడా సరైన రీతి లో వినియోగించడంలో విఫల మైంది.ఈ కార్యక్రమంలోజిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ ,మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి,దామ వెంకటేష్, వీరన్న గౌడ్, తిమ్మప్ప వడ్డెంబాయ్, సి. లక్ష్మన్నా,, స్వామిదాస్, హనుమంతు ,లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.



## కేసముద్రం మండల్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో

# ఘనంగా ప్రీ ఐక్య క్రిస్మస్ వేడుకలు

ప్రజాగొంతుక / కేసముద్రం /డిసెంబర్ /2 కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సిలోయం ప్రార్థన మందిరం లో కేసముద్రం మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రీ ఐక్య క్రిస్మస్ వేడుకలు జరిగాయి. క్రిస్మస్ పర్వదిన మాసంలో మండలంలోని పాస్టర్లు క్రైస్తవ సోదరులందరూ కలిసి ఘనంగా ప్రీ ఐక్య క్రిస్మస్ వేడుకలను నిర్వహించుకున్నారు. ఇట్టి వేడుకలలో ముఖ్య అతిథులుగా పెనూయేల్ బాప్టిస్ట్ చర్చ్ దైవజనులు పి విక్టర్ బాబు రాజు పాల్గొని క్రిస్మస్ సందేశం అందజేశారు.వారు మాట్లాడుతూ చంద్రమండలానికి వెళ్లి వచ్చిన జాన్ ఎర్లిన్ మానవుడు అంతరిక్షానికి వెళ్లి రావడం గొప్ప కాదు గాని అంతరిక్షమును సృష్టి చేసిన దేవుడు ఈ భూమి మీదకి రావడం చాలా గొప్ప విషయమని అన్నారని గుర్తు చేశారు అన్నారు. ఏసుక్రీస్తు దేవుని స్వరూపము కలిగినవాడై దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని ఎంచుకొనక మానవులను తమ పాపములనుండి విడిపించి రక్షించడానికి లోక రక్షకుడిగా కన్య మరియ గర్భమున దీనుడుగా ఈ లోకంలో నరావతారిగా పుట్టడమే క్రిస్మస్ అని అన్నారు. ఈ వేడుకలకు విచ్చేసిన బిషప్ మల్లెపాక తిమోతి,బిషప్ పిల్లి కుమారస్వామి,బిషప్ లివింగ్ వాటర్, రెవరెండ్ ఆర్ సామ్యూల్,దుర్గం సుధాకర్, అబ్రహం,క్రిస్మస్ కేకు కట్ చేసి పి విక్టర్ బాబు రాజ్ ఫెలోషిప్ పాస్టర్లు క్రిస్మస్ కేకును కట్ చేసి మండల ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఫెలోషిప్ అధ్యక్షులు మునిగె జోసెఫ్ సురేష్,కార్యదర్శి ఖాతా పిలిఫ్,ఉపాధ్యక్షులు వల్లందాస్ సుధాకర్,ట్రెజరర్ జల్లె ఇశ్రాయిల్,జాయింట్ సెక్రెటరీ సామ్యూల్ కిరణ్, పాస్టర్లు మారేపాక రత్నం, అప్పాల పేతురు,ఇఎస్ ప్రభుజీవన్,కెవి రూబెన్ పాల్, శ్రీధర్,కాలేపాక మహేందర్, ఇసంపల్లి పేతురు, మండలంలోని క్రైస్తవ సోదరులు సోదరిమణులు తదితరులు పాల్గొన్నారు.ఈ వేడుకలో పాల్గొన్న భక్తులు క్రిస్మస్ గీతాలు ఆలపించారు, చిన్నారులు నృత్యాలను చేసి యేసుక్రీస్తును ఘనపరచారు.

## కాంగ్రెస్ పార్టీలో అమీనాబాద్ టిఆర్ఎస్ పార్టీ యూత్

# అధ్యక్షుడు సింగర బోయిన కుమార స్వామి కాంగ్రెస్ పార్టీలో చేరిక.



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 02 డిసెంబర్ 2025.చెన్నారావుపేట మండలం , 02 డిసెంబర్ 2025 తేదీన , అమీనాబాద్ టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సింగర బోయిన కుమారస్వామి , చెన్నారావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిద్ధన రమేష్ ఆధ్వర్యంలో , పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు బండి హరీష్ , నర్సంపేట్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ చిరా అశోక్ , మండల కిషన్ సెల్ అధ్యక్షులు సంపత్ రెడ్డి , మాజీ సర్పంచులు , మాజీ ఎంపీటీసీలు , మాజీ వార్డ్ మెంబర్లు, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్దలు నాయకులు యూత్ నాయకులు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.




# బాలికల రక్షణ కొరకు ఫోక్సపై అవగాహన

ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 2/ భద్రాద్రి కొత్తగూడెంలో భరోసా, మహిళా ఆధికారిత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు జిల్లాలో మహిళల, బాలల భద్రత, చట్టాలపై అవగాహన కల్పించేందుకు 'భరోసా టీమ్' మరియు 'మహిళా ఆధికారిత కేంద్రం' సంయుక్తంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాయి.అశ్వాపురం, మొరంపల్లి బంగర్, మరియు జగ్గారం ప్రాంతాలలో ఈ కార్యక్రమాలు జరిగాయి.కౌన్సిలర్-కమ్-కోఆర్డినేటర్ రేణుక ఈ కార్యక్రమాలలో పాల్గొని ముఖ్య అంశాలపై అవగాహన కల్పించారు. ఆమె ముఖ్యంగా ఈ విషయాలను వివరించారు:భరోసా సెంటర్ ద్వారా మహిళలు, పిల్లలకు అందించబడుతున్న సహాయ సేవలు మరియు భద్రత గురించి వివరించారు. బాలల రక్షణ కోసం ఉద్దేశించిన పోక్సో చట్టం గురించి, దానిలోని నిబంధనలు, బాలలపై లైంగిక దాడుల నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరంగా తెలియజేశారు. సోషల్ మీడియా మరియు మొబైల్ ఫోన్ల వినియోగంలో యువత మరియు పిల్లలు తప్పక పాటించాల్సిన భద్రతాపరమైన జాగ్రత్తలను గురించి వివరించారు. పిల్లలు ఎలాంటి ప్రమాదాల బారిన పడకుండా ఉండాలంటే, తల్లిదండ్రులు వారిని తప్పనిసరిగా పర్యవేక్షించాల్సిన ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.ఈ అవగాహన కార్యక్రమాలలో మహిళా ఆధికారిత కేంద్రం కోఆర్డినేటర్ సంతోషి రూప, భరోసా సపోర్ట్ పర్సన్ రామాదేవి, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ సంధ్యారాణి, సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, ఆశా వర్కర్లు, పాఠశాలల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తం 350 మంది ఈ కార్యక్రమాలలో పాల్గొని అవగాహన పొందారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం03
డిసెంబర్2025

# డిసెంబర్ 26న రామకృష్ణాపూర్ లో జరిగే సిపిఐ బహి రంగ సభను చేయండి జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ మంగళవారం సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో. జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ ఈనెల 26న రామకృష్ణాపూర్ పట్టణంలో సిపిఐ శత జయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా భారీ ప్రదర్శన బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుంది. అని ఈ సభకు పార్టీ ప్రజాసంఘాల శ్రేణులు నాయకులు కార్మికులు కర్షకులు సానుభూతిపరులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ సభకు జిల్లా నలుమూలల నుండి వేలాదిగా తరలిరావడం జరుగుతుంది ఈ సభకు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు రావడం జరుగుతుంది ఆర్ కె పి ఓ సి ఫేజ్ 2 ప్రాజెక్ట్ పై సింగరేణి యాజమాన్యం, అధికారులు పాల్గొని ప్రజాభిప్రాయ సేకరణ (పబ్లిక్ హియరింగ్) నిర్వహించడం జరుగుతుంది ఈ ప్రాజెక్టు వలన రామకృష్ణాపూర్ లో ఉన్న ప్రజలకు కాలనీలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైన సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రాజెక్టును అడ్డుకుంటామని వారు తెలిపారు గతంలో ఓసి వలన ఆర్కే ఫోర్ గడ్డ ప్రాంత నివాసులు దుమ్ము ధూళి కాలుష్యంతో చాలా ఇబ్బందులు పడి బ్లాస్టింగ్ వలన ఇండ్లు కూడా పగులు వచ్చి కూలిపోవడం జరిగినది అనారోగ్యాలకు గురై కొందరు చనిపోవడం కూడా జరిగినది అందుకని ఆర్కే ఫోర్ గడ్డ ప్రాంత నివాసులకు నష్టపరిహారం ఇచ్చి పునరావాసం కల్పించాలని కోరారు అదేవిధంగా స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలి రామకృష్ణాపు ఏరియాకు ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించి అభివృద్ధి పనులు సిసి రోడ్లు డ్రైనేజీలు బోర్వెల్స్ ఏరియా డెవలప్మెంట్ కొరకు డి ఎం ఎఫ్ టి, సిఎస్ఆర్ నిధులు ఇక్కడే కేటాయించాలని వారు సింగరేణి యాజమాన్యంను కోరారు గతంలో కూడా ఓసి ప్రారంభ సమయంలో ఏరియా డెవలప్మెంట్ చేస్తామని చెప్పి స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి మాట తప్పడం జరిగినది అందుకని ఈసారి అలా చేస్తే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పోరాటం చేయక తప్పదు అని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఇప్పకాయల లింగయ్య సిపిఐ పట్టణ కార్యదర్శిమిట్టపల్లి శ్రీనివాస్ జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌలు, వనం సత్యనారాయణ, కాదండి సాంబయ్య, నక్క వెంకటస్వామి, ఏగుడ మొండి,సిపిఐ నాయకులు, ఈరవేణి రవీందర్, మామిడాల సత్యనారాయణ, బోయ పోతుల కొమురయ్య, తోకల రాజన్న, మురళి, తదితరులు పాల్గొన్నారు



## అందరి సహకారంతో గ్రామ అభివృద్ధి

బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జడిగే బిక్షపతి వలిగొండ డిసెంబర్ 2 ప్రజా గొంతుక ప్రతినిధి గ్రామ ప్రజల అందరి సహకారంతో గ్రామ అభివృద్ధి చేసుకుందామని వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జడిగేబిక్షపతి అన్నారుమంగళవారం నామినేషన్ వేసిన సందర్భంగా మాట్లాడుతూ మొగిలి పాక గ్రామ అభివృద్ధికి మచ్చ గిరి గుట్ట మాజీ చైర్మన్ గ్రామ అభివృద్ధి ప్రదాతముద్దసాని కిరణ్ కుమార్ రెడ్డి సారథ్యంలో అభివృద్ధి చేద్దామని ఈ ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదించి గెలిపించాలని అన్నారు నామినేషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన మచ్చ గిరి గుట్ట మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జడిగే బిక్షపతినిగెలిపించండి గ్రామ అభివృద్ధికి నేను తోడ్పాటు అందిస్తానని అన్నా అంటే మీ వెన్నంటే ఉంటాననిఅన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## తల్లాడ గ్రామానికి గర్వకారణం: కర్నాటి అనూషకు గోల్డ్ మెడల్



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ, ఖమ్మం జిల్లా: కీర్తిశేషులు నన్నపనేని వెంకటయ్య గారి పెద్ద కూతురు, కర్నాటి అనూష, మైసూరు దత్తపీఠం నిర్వహించిన భగవద్గీత లోని పద్దెనిమిది అధ్యాయాలు, ఏడు వందల శ్లోకాల కంఠస్థ పోటీ పరీక్షలో అత్యున్నతమైన ఉత్తమశ్రేణి స్థానాన్ని దక్కించుకుని, అవధూత పూజ్య శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి చేతుల మీదుగా గోల్డ్ మెడల్ (బంగారు పతకం)అందుకున్నారు. ఈ గొప్ప కృషికి పలువురు స్థానిక ప్రముఖులు, బిజెపి నాయకులు ఆపతి వెంకట రామారావు సహా ఇతరులు అనూష గారిని అభినందించారు. కార్యక్రమంలో భర్త కర్నాటి కిషోర్, తల్లి నన్నపనేని శారద గారు హాజరాయినారు. భగవద్గీత అధ్యయనం వృత్తిలో ప్రతిభ చూపిన ఈ యువతీ పట్టుదల, నిబద్ధత తల్లాడ గ్రామం పట్ల అదే గర్వకారణం కావడమే కాక, యువతకు మంచి ఆదర్శం చేయడం కూడా విశేషం.

## రాజకీయ పార్టీలుయువతకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశాలు కల్పించాలి




ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్) గ్రామాలు అభివృద్ధి చెందాలంటే యువతకు స్థానిక ఎన్నికలలో అవకాశం కల్పించాలని చౌటుప్పల్ మండలం ఎల్లగిరి గ్రామానికి చెందిన యువజ నాయకులు మేకల సందీప్ రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికలలో యువతకు అత్యధిక సర్పంచ్ మరియు వార్డ్ స్థానాలలో నిలబడితే గ్రామాల్లో అభివృద్ధి చెందుతాయని మేకల సందీప్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. యువత అన్ని రంగాలతో పాటు రాజకీయాల్లో కూడా చురుకుగా ఉండాలని గ్రామాలు అభివృద్ధి చెందుతనే రాష్ట్రాలు మరియు దేశాలు అభివృద్ధి చెందుతాయని యువతకు ప్రశ్నించే తత్వం ఎక్కువగా ఉంటుంది కాబట్టి యువతకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ పార్టీలు ఎక్కువ అవకాశాలు కల్పించాలని సందీప్ రెడ్డి అన్ని రాజకీయ పార్టీలను కోరారు.



## బిఆర్ఎస్ పార్టీ గ్రామ నూతన అధ్యక్షులుగా ఆలేటి శ్రీనివాస్

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట(డిసెంబర్02) :శాయంపేట మండలం కొత్తగట్టు సింగారం బిఆర్ఎస్ గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు అధ్యక్షులు గా ఆలేటి శ్రీనివాసును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా వారు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పార్టీ కండువా కప్పుకున్నారు అనంతరం మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీకార్యకర్తలు నాయకులు కలిసికట్టుగా పనిచేసి అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, సదాశివరెడ్డి, ఆలేటి రాకేష్, కొత్తగట్టు సాయి, పెంబర్తి వినయ్, అఖిల్,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలలో వికలాంగులకు ప్రాతినిధ్యం చారిత్రక అవసరం.



ఎన్పిఆర్డి రాష్ట్ర అధ్యక్షులు దైనంపెల్లి మల్లికార్జున్ ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (డిసెంబర్02) :రాజకీయ ప్రాతినిధ్యం అనేది ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి సమాన హక్కుగా ఉండాలి. అయితే దీన్ని సాకారంగా అమలు చేయడంలో మన సమాజం ఇంకా అనేక వర్గాలకు ముఖ్యంగా వికలాంగులకు పూర్తి న్యాయం చేయలేకపోయింది. ఎన్నికల సమయంలో వికలాంగుల ఓట్ల కోసం తపత్రాయ వడుతారు. కానీ వారి సమస్యలపై వారే స్వరం వినిపించుకునే స్థాయిలో స్థానిక సంస్థలు, చట్టసభల్లో పాతినిధ్యం మాత్రం లభించడం లేదు.అల్ ఇండియా కాంగ్రెసు పార్టీ మానిఫెస్టో – 2024 లో "ఛత్తీస్గఢ్ మాదిరిగా వికలాంగులకు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం కల్పిస్తాం." అని స్పష్టమైన హామి ఇచ్చింది. వికలాంగుల ప్రాతినిధ్యాన్ని కల్పించేందుకు ఇచ్చిన ఈ హామీ లక్షలాది వికలాంగులకు కొత్త ఆశను అందించింది. ఇది వికలాంగులు రాజకీయంగా ఎదగడానికి ఏంతో గౌరవంతో జీవించేందుకు, పాలనలో భాగస్వాములుగా మారేందుకు మార్గం సుగమం చేస్తుంది. ప్రస్తుతం ఈ హామీని ప్రపంచ వికలాంగుల దినోత్సవం వారోత్సవాల సందర్భంగా అమలుకు అంగీకారం తెలియజేస్తే తెలంగాణ రాష్ట్రంలో సుమారు 25 వేలకు పైగా వికలాంగులకు రాజకీయ ఆవకాశాలు లబిస్తాయి. ఇందులో సగం ప్రాతినిధ్యం వికలాంగ మహిళలకే దక్కుతుంది.తెలంగాణలో సుమారు 10 లక్షల మంది వికలాంగులు నివసిస్తున్నారు. వీరి కుటుంబ సభ్యులను కలుపుకుంటే ఇది 50 లక్షలకు పైగా ఓటర్ల ప్రభావం కలిగిన వర్గం. కానీ రాష్ట్రంలోని స్థానిక సంస్థలు పంచాయతీలు, మండల పరిషత్లు, మున్సిపాలిటీలు, నగర పాలక సంస్థల్లో వీరికి ప్రాతినిధ్యంలేకపోవడం గమనార్హం. చాలా మంది వికలాంగులు చదువుకున్నవారు, నైపుణ్యం, సామర్థ్యం ఉండి ప్రజాప్రతినిధులుగా పనిచేయగల్గినవారు ఉన్నారు. కానీ చట్టపరమైన అవకాశాలు లేనందున వికలాంగులు ప్రాతినిద్యంకు దూరంగా ఉండవలసి వస్తుంది.తెలంగాణ ప్రభుత్వం ఇప్పటివరకు పలుసంక్షేమ పథకాల ద్వారా వికలాంగుల సంక్షేమానికి కృషి చేస్తుంది. కానీ నిజమైన చేయుత అనేది రాజకీయ ప్రాతినిధ్యంలోనే ఉంది. కొన్ని దశాబ్దాలుగా వికలాంగులు తమ జీవితాలపై ప్రభావం చూపే నిర్ణయాల్లో భాగస్వాములుగా ఉండలేకపోతున్నారు. రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం ఒక రాజ్యాంగ హక్కు మాత్రమే కాక, ఒక నైతిక బాధ్యత కూడా, ఇది గౌరవం, సమానత్వం, సమగ్ర అభివృద్ధికి దారితీసే కీలక మార్గం. తెలంగాణలో గ్రామ పంచాయతీ నుండి మున్సిపల్ కార్పొరేషన్ల వరకు ఎక్కడా వికలాంగులకు నామినేట్ లేదా రిజర్వేషన్ ప్రాతినిధ్యం లేదు. 2016 నుంచి అమలులో ఉన్న వికలాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం, పాలన, రాజకీయ ప్రాతినిధ్యంలో వికలాంగులకు సమాన హక్కులు కల్పించాల్సిన అవసరం ఉందని స్పష్టంగా చెప్తుంది. కానీ రాష్ట్రంలోని చట్టాలు ఇంకా దీనికి అనుగుణంగా సవరణ పొందలేదు. వికలాంగులు ఎన్నికలలో పోటీ చేయలేక, చట్టసభలలో నామినేట్ చేయబడక వారిపై తీసుకునే విధానాల్లో పాల్గొనలేక అణచివేతకు గురవుతున్నారుఛత్తీస్గఢ్ మోడల్ మార్గదర్శనం2019లో ఛత్తీస్గఢ్ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చట్టసవరణలు చేసి, ప్రతి పంచాయతీలో ఒక వికలాంగ పురుషుడు, ఒక వికలాంగ మహిళను నామినేట్ చేసేవిధంగా గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇది వికలాంగుల రాజకీయ ప్రాతినిధ్యానికి చట్టబద్ధత కల్పించిన తొలి చలనం. తరువాత రాజస్థాన్ రాష్ట్రం కూడా ఇదే విధానాన్ని అనుసరించింది. 2021లో స్థానిక సంస్థల్లో వికలాంగుల నామినేషన్ ద్వారా పాలనా ప్రమేయం కల్పించింది. ఏప్రిల్ 2025 సంవత్సరంలో తమిళనాడు ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి వికలాంగులకు అన్ని స్థాయిలలో నామినేట్ చేయడం ప్రారంభించింది.ఆర్థిక భారం లేదు – సామాజిక న్యాయానికి సాక్ష్యంవికలాంగులకు స్థానికి సంస్థల్లో ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా ప్రతినిధులుగా ఎంపికైన వికలాంగులు స్థానిక సమస్యలపై నేరుగా మాట్లాడగలుగుతారు. ప్రభుత్వ ప్రణాళికల్లో వికలాంగుల అవసరాలకు తగిన ప్రాధాన్యం లభిస్తుంది. సామాజికంగా వారిపై ఉన్న అనవసర దృష్టికోణాలు తొలగిపోతాయి. ఇది ఆర్థికంగా ప్రభుత్వం మీద భారం కాదు. ఒకసారి నామినేషన్ చట్టం అమలు చేస్తే అది ప్రజాస్వామ్య నిర్మాణంలో ఒక పెద్ద పునాది రాయవుతుంది.పంచాయతీరాజ్ మరియు మున్సిపల్ చట్టాలలో సవరణలు :ఛత్తీస్గఢ్ మాదిరిగా, తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, మున్సిపల్ చట్టాల్లో సవరణలు చేసి, గెజిట్ ద్వారా ఒక వికలాంగ పురుషుడు, ఒక వికలాంగ మహిళను ప్రతీ పంచాయతీ స్థాయిలో నామినేట్ చేయడం ద్వారా ఇది సాధ్యమవుతుంది. ఈ ప్రక్రియకు ఆర్పిడబ్ల్యుడి యాక్ట్ 2016ద్వారా చట్టపరమైన గౌరవం కూడా ఉంది. అంతేకాకుండా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 243%ణ. 243ు% ప్రకారం స్థానిక సంస్థలలో బలహీన వర్గాలకు రిజర్వేషన్ కల్పించినందున తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం మరియు మున్సిపల్ చట్టాలలో అవసరమైన సవరణలు తీసుకురావాలి. ఛత్తీస్గఢ్, రాజస్థాన్ మరియు తమిళనాడు రాష్ట్రాల పంచాయితీరాజ్ చట్ట సవరణలు పరిశీలించాలి.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి ఈ ఇచ్చిన హామీని అమలు చేయడంలో ప్రభుత్వం కీలకమైన నిర్ణయం తీసుకోవాలి. ఇది నిజమైన రాజకీయ ప్రాతినిధ్యాన్ని సాధించే చారిత్రక అవకాశంగా నిలుస్తుంది, వికలాంగుల హక్కులు, సంక్షేమం, రాజకీయ ప్రాతినిధ్యం అనే అంశాలు ఈ రోజుల్లో సమాజంలో ప్రాధాన్యత కలిగినవిగా మారాయి. ఇలాంటి పరిస్థితుల్లో, తెలంగాణ రాష్ట్రం చరిత్రాత్మకమైన, సమానత్వాన్ని ప్రతిబింబించే నిర్ణయం తీసుకునే గొప్ప ఆవకాశం రాష్ట్ర ప్రభుత్వం ముందు ఉంది.ముగింపుఅల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టో ఇచ్చిన హామి లక్షలాది వికలాంగుల ఆశలకూ ఆశయాలకూ బలాన్ని ఇచ్చింది. ఇది వికలాంగులు గౌరవంతో జీవించేందుకు, పాలనలో భాగస్వాములుగా మారేందుకు, రాజకీయంగా శక్తి కల్పించే దిశగా కీలకమైన అడుగుగా నిలుస్తుంది. ప్రత్యేక రిజర్వేషన్లు కూడా కావాలని అడగడం లేదు. వికలాంగులకు స్థానికసంస్థల్లో ప్రాతినిధ్యం కల్పించడంవల్ల ఈ చర్య రాష్ట్రానికి ఆర్థికంగా భారంగా ఉండదు. కానీ ఇది సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య మార్గంలో ఒక గొప్ప అడుగు.స్థానికంగా వికలాంగుల స్వరం వినిపించాలంటే వారికి అధికార భాగస్వామ్యం కల్పించాల్సిందే. ఇది సమసమాజ నిర్మాణానికి అవసరమైన మానవ హక్కుల దిశగా ముందడుగు. చట్టపరంగా అవసరమైన సవరణలు చేసి గెజిట్ నోటిఫికేషన్ ద్వారా వికలాంగులను స్థానిక సంస్థల్లో నామినేట్ చేసేవిధంగా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుని పంచాయతీలు, మండల పరిషత్లు, మున్సిపాలిటీలు, నగర పాలక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలి. ఈ హామీని ప్రపంచ వికలాంగుల దినోత్సవం వారోత్సవాల సందర్భంగా అమలు చేస్తే అది రాజకీయంగా వికలాంగుల చరిత్రలో కీలక మలుపుగా నిలుస్తుంది. ఇది నిజమైన ప్రాతినిధ్యం కల్పించే చారిత్రాత్మక అవకాశం. ఇది కేవలం హక్కుల కోసం పోరాటం కాదు. ఇది సామాజిక న్యాయానికి అంకితమైన ఉద్యమం.

# వెలువర్తి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా చౌడలఅనితనర్సింగరావు



వలిగొండ డిసెంబర్ 2 ప్రజా గొంతుక ప్రతినిధి వెలువర్తి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా చౌడల అనిత నర్సింగరావు మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదించి గెలిపించాలని అనిత నర్సింగరావు గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు మీకు సేవకురాలుగా పని చేస్తానని మీ అందరి సహకారంతో గెలిపించినట్లయితే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఉక్కుర్తి స్వామి అలాగే మహిళలు కోలాట బృందంతో భారీ ర్యాలీతో జిల్లా నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే వీరేశం ను కలిసిన పాశం సంజయ్ బాబు



ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్)యాదాద్రి భువనగిరి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా నకిరేకల్ శాసనసభ సభ్యులు వేముల వీరేశం ను కలిసిన చైర్మన్ పాశం సంజయ్ బాబు ముదిరాజ్ నా ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే ను కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య యాదవ్ మేకల యాదన్న యాదవ్ జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీశైలం యాదవ్ మండల యువజన కాంగ్రెస్ నాయకులు పాశం రాజేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో వినూత్న ఆలోచనతో ఎస్సీ సామాజిక వర్గం ఏకగ్రీవ తీర్మానం





ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట(డిసెంబర్02) :శాయంపేట మండలం ప్రగతి సింగారం గ్రామంలో స్థానిక ఎలక్షన్ల రిజర్వేషన్ ప్రకారం సర్పంచ్ స్థానం ఎస్సీ రిజర్వ్ అయింది ఈ సందర్భంగా ఎస్సీ వర్గానికి చెందిన ప్రజలు వినూత్న తీర్మానం తీసుకోవడం జరిగిందని గ్రామ పెద్దలు తెలిపారు గ్రామంలో పోటీ చేసే అభ్యర్థులు ఎవరైనా పార్టీ మద్దతు తీసుకోవద్దని పార్టీ ద్వారా పోటీ చేయకూడదని పోటీ చేయాలనే ఆలోచన ఉన్న అభ్యర్థులు సర్పంచికి పోటీ చేసి డబ్బులు ఖర్చు పెట్టుకుని ఆర్థికంగా నష్టపోకూడదనే ఆలోచనతో ఎస్సీ సామాజిక వర్గం పార్టీ మద్దతు తీసుకోకుండా స్వతంత్రంగా ఎవరైనా పోటీ చేయొచ్చని గ్రామ ఎస్సీ కుల పెద్దలు ఏకగ్రీవ తీర్మానం చేశారని గ్రామ పెద్దలు తెలిపారు. ఇదే తీర్మానంలో కొందరు అసహనం వ్యక్తం చేసి కుల బహిష్కరణ అనే ప్రతిపాదన రావడంతో ఈ విషయం అనంతరం శాయంపేట ఎస్సై పరమేశ్వర్ కు తెలియడంతో కుల బహిష్కరణ అనేది మీరు చేయడం మంచిది కాదని ఎవరైనా సరే పోటీ చేసి ప్రశాంతంగా ఎన్నికలు జరుపుకోవాలని వారికి సూచించారు.



# 108 సర్వీస్ లో పనిచేస్తున్న

## మెడికల్ టెక్నీషియల్ కు శిక్షణ తరగతులు :

సత్తుపల్లి డిసెంబర్ 2 ప్రజా గొంతుకు న్యూస్ :108 సర్వీస్ లో పనిచేస్తున్న, ఈ యం టీ, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్ అందరికీ ఆరు నెలలకు ఒకసారి జరిగే శిక్షణ తరగతులు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్నాయి. అశ్వరావుపేట నుండి ఈ యం టీ, గడ్డం దీప్తి. చంద్రుగొండ నుండి ఈ యం టీ, దుర్గాభవాని మేడం. దమ్మపేట నుండి ఈ యం టీ, సాకిరీ. రమేష్ సత్తుపల్లి నుండి, ఈ. యం. టీ. ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గొల్లమందల కృష్ణ. అన్నపురెడ్డిపల్లి నుండి. ఈ యం టీ,కళాధర్ రావు. పైలట్ పి, రాజా వేంసూర్ నుండి పైలట్ కోంద్రు రవి, పెనుబల్లి నుండి పైలట్ షేక్ సైదా, కల్లూరు నుండి పైలెట్ కటారి ప్రభాకర్ రావు ఈ యం టీ,పింగుల కృష్ణయ్య శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారు. ఈ శిక్షణా తరగతుల్లో ఈ యం టీ ఎమర్జెన్సీ మెడికల్ మేనేజ్మెంట్ ఎగ్జిక్యూటివ్ అవులూరి దుర్గాప్రసాద్, మనోహర్, సతీష్, మూడు జిల్లాలను నిరంతరం పర్యవేక్షణ చేస్తున్న ప్రోగ్రాం మేనేజర్ పాటి. శివకుమార్, తరగతుల్లో శిక్షణ ఇచ్చే పార్వతమ్మ, మహేష్. పాల్గొన్నారు

# అయ్యప్ప స్వామిదయవల్లఈ ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి



ప్రజా గొంతుక న్యూస్బీ (చౌటుప్పల్)శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం చౌటుప్పల్ లో మంగళవారం రోజు కంచరకుంట్ల వెంకట్ రెడ్డి గురుస్వామి 27వ శబరి యాత్ర మరియు 65వ పుట్టినరోజు సందర్భంగా బొబ్బిళ్ల మురళి గురుస్వామి కరకామాలంలచే ఘనంగా అయ్యప్ప మహా పడిపూజా చేసినారు మరియు అన్నప్రసాద వితరణ కంచరకుంట్ల వెంకట్ రెడ్డి-రమాదేవి దంపతులు చేసినారు. హరిహర పుత్రుడు అయ్యప్ప మహా పడిపూజ కు ముఖ్య అతిధులుగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, జిల్లా మత్స్య పారిశ్రామిక చైర్మన్ పాశం సంజయ్ బాబు, చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుర్వీ నరసింహ గౌడ్ మొగుదాల రమేష్ గౌడ్,కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, పాల్గొని మాట్లాడుతూ మన చౌటుప్పల ప్రాంతంలో ఇంత పెద్ద అయ్యప్ప దేవాలయం నిర్మించుకోవడం మన ప్రాంత ప్రజలు చేసుకున్న పుణ్యమే ఈ సంవత్సరం కంచర కుంట్ల వెంకట్ రెడ్డి గురుస్వామి 27వ శబరి యాత్ర చేస్తున్నడు అంటే అయ్యప్ప స్వామి మహిమ వల్లనే మన ప్రాంత ప్రజలు అయ్యప్ప స్వామి దయవల్ల అందరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గుప్త గురుస్వామిఉపాధ్యక్షులు తూర్పాటి శంకర్ గురుస్వామి ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి,గురుస్వాములు,అంతటి రాముగౌడ్,దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,ఉప్పు ఆంజనేయులు,సుక్క సుదర్శన్,పెద్దగోని రమేష్ గౌడ్,ఉస్కాగుల నాగరాజు గౌడ్,బోరెం రాజశేఖర్ రెడ్డి, బొడిగె బాలకృష్ణ గౌడ్,తిరందాస్ జగన్నాథం,కుంటల శశికాంత్,పాశం కృష్ణ,దేప అనిల్,దొర్నాల పాండు,గుండెబోయిన అంజయ్య,పెంబర్ల గణేష్, పల్సం రాజేష్ గౌడ్,బద్దం మధుసూదన్ రెడ్డి,బోరెం శ్రవణ్ కుమార్ రెడ్డి,బాలాగోని మల్లేశం గౌడ్, రాము, లక్ష్మణ్,దొడ్డి అఖిల్, జిట్ట శివకృష్ణ,ఇమ్మడి ఈశ్వర్,మంద విజయ్ రెడ్డి, %ూ=జ% తెజేశ్వర్,ఉప్పు దుర్గసాయి చెరుకుపల్లి కౌశిక్ రెడ్డి, జోగేరందర్, తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 7న జరిగే ఉచిత వైద్య శిబిరాన్నిసద్వినియోగంచేసుకోవాలి



ఐఎంఏ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రామ్మూర్తి యాదవ్ ప్రజా గొంతుక న్యూస్, (డిసెంబర్ 02)సూర్యాపేట ప్రతినిధి: ఐఎంఏ ట్రస్ట్, ఐఎంఏ సంయుక్తంగా ఈనెల 7వ తేదీన జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో వినూత్న సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ యందు నిర్వహించే ఉచిత న్యూరో, గ్యాస్ట్రో స్పెషాలిటీ వైద్య శిబిరాన్ని అనేక రుగ్మతలతో బాధపడుతున్న పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఐఎంఏ ట్రస్ట్ చైర్మన్, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ కోరారు. జిల్లా కేంద్రంలో మంగళవారం వినూత్న హాస్పిటల్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐఎంఏ ఆధ్వర్యంలో 30 ఏళ్లలో 300కు పైగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించామని అదే తరహాలో ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడేలా నిర్వహించే ఈ శిబిరానికి ఈనెల 5, 6 తేదీలలో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. మలబద్ధకం, నరాల బలహీనత, రక్తహీనత, కామెర్లు, ఉదరకోశం, వివిధ వ్యాధులతో బాధపడే వారికి వేల రూపాయల ఖర్చు అయ్యే వివిధ రకాల స్కానింగ్ లు ఉచితంగా చేయబడునని తెలిపారు. త్వరలో క్యాన్సర్ రాకుండా ఉండేందుకు క్యాన్సర్ డిటెక్షన్ క్యాంప్ ను కూడా 9 నుంచి 14 సంవత్సరాల బాలికలకు గర్భకోశ వ్యాధులు రాకుండా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఆనంద్ దాండ్గే, కార్యదర్శి డాక్టర్ రమేష్ నాయక్, ఐఎంఏ ట్రస్టు కార్యదర్శి డాక్టర్ రామకృష్ణ, వినూత్న హాస్పిటల్ వైద్యులు డాక్టర్ రిజ్వాన్ మహమ్మద్, డాక్టర్ వి. ఉదయ్, హాస్పిటల్ మేనేజ్మెంట్ మధుకర్, నగేష్, తదితరులు పాల్గొన్నారు.



# చౌటుప్పల్ డివిజన్ విద్యుత్ బిసి ఉద్యోగుల నూతన కార్యవర్గం

ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్)యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో చౌటుప్పల్ డివిజన్ విద్యుత్తు బీసీ ఉద్యోగుల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సర్వసభ్య సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా సెక్రెటరీ గా పొట్టబత్తుల శ్రీనివానివాస్ ను మల్లి రెండవ సారి సెక్రెటరీ గా ఎన్నుకున్నారు. తదనంతరం జిల్లా సెక్రెటరీ పొట్టబత్తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు కల్లూరి శ్రీనివాస్ గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ జింకల వెంకటేశం ముదిరాజ్, డివిజన్ కార్యదర్శి టి ప్రభాకర్,కోషాధికారి సుర్వి కృష్ణ గౌడ్ మహిళా అధ్యక్షురాలు అనుముల ప్రీతి,జాయింట్ సెక్రెటరీ నక్క ఎలంధర్ ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ డివిజన్ లీడర్ నవీన్, సెక్షన్ లీడర్ బాలు పోచంపల్లి సెక్షన్ లీడర్ సాయి కృష్ణ,రామన్నపేట సెక్షన్ లీడర్ రవీందర్ బిసి సీనియర్ నాయకులు సత్యనారయణ,భూషన్ నటరాజ్ వేణు సురేష్ శ్రీనివాస్ అంజయ్య అకౌంట్ స్థాఫ్ సిబ్బంది ఆర్టీజన్ సభ్యులు బిసి సోదరి సోదరమణులు తదితరులు పాల్గొనారు.

# ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ



చౌటుప్పల్పట్టణం మార్కండేయ నగర్ లో వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ భక్తి పాటలతో మారుమోగిన అయ్యప్ప పడిపూజ ప్రాంగణం ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్)చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని మార్కండేయ నగర్ లో పట్టణ కేంద్రానికి చెందిన మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మసనం శ్రీను కత్తి స్వామి అయ్యప్ప మాల ధరించి 2వ సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా వారి ఆధ్వర్యంలో అయ్యప్ప మహాపడి పూజా మహెూత్సవం వైభవంగా నిర్వహించారు. చౌటుప్పల్మండలాల్లోని వివిధ గ్రామాల అయ్యప్పలు అధిక సంఖ్యలో తరలివచ్చి పడిపూజలో పాల్గొన్నారు. స్వామియే శరణమయ్యప్ప శరణు ఘోషతో ప్రాంతమంతా మార్మోగింది. అయ్యప్ప స్వాములు ఆలపించిన గీతాలతో భక్తి పారవశ్యం నెలకొన్నది. ఈ మహా పడిపూజ కార్యక్రమానికి చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా విచ్చేసిన అయ్యప్పలకు అన్నప్రసాద వితరణ , భక్తులకు సామూహిక అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ట్రాఫిక్ సిఐ విజయ్ మోహన్, చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూర్వి నరసింహ గౌడ్,నాయకులు మొగదాల రమేష్ గౌడ్, పబ్బు శ్రీకాంత్, మలిగే మల్లేశం, గోశిక వినయ్, సన్నిధానం స్వాములు, అధిక సంఖ్యలో మాలదారులు, భక్తులు పాల్గొన్నారు. విచ్చేసిన ముఖ్య అతిథులను మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మసనం శ్రీను సంగీత దంపతులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.


# సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలి



యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట ఈనెల 5న నర్సంపేటలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు యూత్ కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ అన్నారు నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన యుత్ కాంగ్రెస్ సమావేశంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ మాట్లాడుతూ నియోజకవర్గంలో విద్యా, వైద్యం, రోడ్లు, త్రాగునీరు, సాగునీరు, మరియు పలు ప్రభుత్వ రంగ సంస్థల భవనాల నిర్మాణాలను చేపట్టి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే గొప్ప సంకల్పంతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి , రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి వారిని ఒప్పించి మెప్పించి నియోజకవర్గ అభివృద్ధికి 1000 కోట్ల నిధులను తీసుకొచ్చి ఈనెల 5న సీఎం రేవంత్ రెడ్డి చేతుల శంకుస్థాపన పనులను ప్రారంభోత్సవం చేసుకోబోతున్న సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గారికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేస్తున్నానని అన్నారు, నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి మొదటి సభను విజయవంతం చేయవలసిందిగా యూత్ కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు, అదే విధంగా నియోజకవర్గంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకు యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రమించాలని రాష్ట్రంలోనే అత్యధిక సర్పంచ్ స్థానాలను మన నియోజకవర్గంలో గెలిపించుకొని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రతిష్టలు రాష్ట్రవ్యాప్తంగా చాటే బాధ్యత ప్రతి యూత్ కాంగ్రెస్ నాయకుడిపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లగౌడ్, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పల్స ప్రశాంత్ గౌడ్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కే షఫిక్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, చెన్నారావుపేట మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద నరేష్, ఖానాపూర్ మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొల్లం హరీష్, యూత్ కాంగ్రెస్ నాయకులు గద్ద అఖిల్, మహమ్మద్ సల్మాన్, దేశి సాయి పటేల్, మచ్చకంటి మనోజ్ కుమార్, మంచాల హరీష్, గద్ద నిఖిల్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు

# మల్లేషం ను పరామర్శించిన రాష్ట్ర

## బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్



ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో సీనియర్ పాత్రికేయులు ఆకారపు మల్లేశం మాతృమూర్తి ఆకారపు లక్ష్మి నర్సమ్మ ఇటీవల పరమపదించగా తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ దివంగత లక్ష్మీనరసమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మల్లేశం తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అమ్మగారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడు ఆ కుటుంబానికి బాధను భరించగల ధైర్యం ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఆకారపు లక్ష్మి నర్సమ్మ చేసిన సేవలు, మానవ విలువలు, కుటుంబంపై చూపిన మార్గదర్శకాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి పోతాయని లక్ష్మి నర్సమ్మ కు ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి కృష్ణ గౌడ్, రాష్ట్ర బీసీ జేఏసీ కన్వీనర్ డాక్టర్ చిర్ర రాజు, బీసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ డా.,సంఘాని మల్లేశ్వర్, రాష్ట్ర కార్యదర్శి బీమగాని యాదగిరి గౌడ్, బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ వేణుగోపాల్ గౌడ్ ,బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, బీసీ జేఏసీ వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ జేఏసీ జిల్లా వైస్ చైర్మన్లు బోనగాని యాదగిరి గౌడ్ , షైన్ కుమార్ యాదవ్, జిల్లా బీసీ యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, బీసీ జెఏసి వైస్ చైర్మన్లు ఓర్సు సాంబయ్య, లక్కుర్స్ రమేష్, చిలువేరు కొమ్మాలు, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య, నర్సంపేట మండల నాయకులు మారపాక రమేష్ ముదిరాజ్, పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, శీరంశెట్టి రాజేందర్ పెరక, బీసీ నాయకులు పంజాల రాజు, దుగ్గొండి మండల నాయకులు నన్నే రాజు, కొలిపాక సుధాకర్, దండు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం03 డిసెంబర్2025



# జమ్మికుంట కేరళ పాఠశాలలో వార్షికోత్సవ క్రీడలను ప్రారంభించిన పాఠశాల యజమాన్యం

ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు విద్యార్థులలో శారీరక, మానసిక ఉల్లాసాన్ని పెంచేందుకు దోహదపడే క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, జమ్మికుంట మండలం కేరళ పాఠశాల యాజమాన్యం తమ 2025-26 వార్షిక క్రీడా దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించింది.జమ్మికుంట పట్టణంలోని కేరళ పాఠశాల ఆవరణ ఈరోజు పండుగ వాతావరణాన్ని తలపించింది. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు ముఖ్య అతిథుల సమక్షంలో అన్యువల్ స్పోర్ట్స్ గేమ్స్ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారుపాఠశాల చైర్మన్ కె.ఎస్.బెన్నీ సార్ మాట్లాడుతూ, కేవలం అక్షర జ్ఞానానికే కాకుండా, విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని, ఆరోగ్యకరమైన పోటీ తత్వాన్ని పెంపొందించడం తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ క్రీడల పట్ల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరుస్తున్న వారిని ప్రోత్సహిస్తూ విద్యార్థులు ఉన్నతమైన శిఖరాలను అందుకోవాలని వారు ఆకాంక్షిస్తున్నారని తెలిపారు




# సర్పంచ్ అభ్యర్థిగానామినేషన్ వేసిన స్వతంత్ర అభ్యర్థి నీలం నరేందర్

వలిగొండ డిసెంబర్ 2 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి సర్పంచి అభ్యర్థిగా నీలం నరేందర్ మంగళవారం స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు ఈ సందర్భంగా నీలం నరేందర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికలు సజావుగా సాగడం లేదని డబ్బులు ఉంటేనే పోటీ చేయాలనా ఇదెక్కడి న్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు తాను స్వతంత్ర అభ్యర్థిగా నన్ను గెలిపించినట్లయితే గ్రామ సేవకుడిలా పనిచేస్తానని ఒక అవకాశం ఇచ్చి ఆశీర్వదించి గెలిపించాలని ఆయన గ్రామ ప్రజలను కోరారు పార్టీలకు అతీతంగా ఒక అవకాశం ఇవ్వాలని కోరారు




# 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆశీర్వదించి గెలిపించండి

కూర పద్మావతి వెంకటేష్ వలిగొండ డిసెంబర్ 2 ప్రజా గొంతుక ప్రతినిధివలిగొండ పట్టణ కేంద్రంలో జరుగు సర్పంచ్ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థి కుంభం వెంకట్ పాపిరెడ్డిని అలాగే 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కూర పద్మావతి వెంకటేష్ ను ఆశీర్వదించి గెలిపించాలని వారు వార్డు సభ్యులను కోరారు ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో సర్పంచ్ అభ్యర్థి వెంకట్ పాపిరెడ్డి సహకారంతో 12వ వార్డును ఆదర్శంగా సమస్యలు లేని వార్డుగా తీర్చిదిద్దుతానని తనకు ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదించి గెలిపించాలని వారన్నారు

# రెండవ సారి ములుగు డీసీసీ అధ్యక్షులు గా పైడకుల అశోక్ గారు.





కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ బలోపేతానికి కృషి చేయాలి.కుల మత బేధాలు లేకుండా కష్టపడే కార్యకర్తలను గుర్తించాలి..తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి శ్రీమతి మీనాక్షి నటరాజన్ గారు...పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారిచే నియామక పత్రం అందుకున్న అశోక్ గారు... వెంకటాపురం డిసెంబర్ 02 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి సతీష్ : ములుగు జిల్లా,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా రెండోసారి పైడకుల అశోక్ గారు, మంగళవారం రోజున హైదరాబాద్ లోని గాంధీ భవన్ వద్ద ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున కార్గే గారి, పిలుపు మేరకు టిపీసీసీ అధ్యక్షులు %డ% ఎమ్మెల్సి శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారి, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్, గారిచే ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా రెండవ సారి నియామక పత్రం స్వీకరించిన డీసీసీ అధ్యక్షులు పైడకుల అశోక్ గారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నాపైన నమ్మకం తో మరొకసారి అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌరవ పెద్దలు శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి గారికి, మా ఆడబిడ్డ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి %డ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క గారికి, పీసీసీ అధ్యక్షులు %డ% ఎమ్మెల్సి గౌరవ శ్రీ మహేశన్న గారికి, ఇంచార్జి మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి, ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ,జిల్లా లోని కాంగ్రెస్ పార్టీ ను నా కుటుంబం గా భావించి సీనియర్ %డ% జూనియర్ అనే తేడా లేకుండా అందరిని సమన్వయము చేస్తూ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి 100% కృషి చేస్తాను అని తెలియజేస్తూ, ములుగు జిల్లా లోని 10 మండలాలు, 174 గ్రామాలలో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ జెండా ను ఎగరేస్తాం అని ధీమా వ్యక్తపరిచారు.

## అచ్చంపేటలో ఘనంగా శ్రీ ఆంజనేయ స్వామి మాలా ధారణ ఇరుముడి కార్యక్రమం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట పట్టణంలో భక్తిశ్రద్ధలతో శ్రీ ఆంజనేయ స్వామి మాలా ధారణ %-% ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో గురు స్వామి ఎస్.బలరాం నాయక్ స్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అత్యంత ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మాలా ధారణ చేసిన స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హెూమాలలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడుతూ పండుగ వాతావరణాన్ని తలపించింది. హనుమాన్ స్వామి నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి.గురు స్వామి ఎస్.బలరాం నాయక్ స్వామి స్వాములకు ఇరుముడి కట్టే కార్యక్రమాన్ని నిర్వహించి, మాలా ధారణ యొక్క ఆధ్యాత్మిక ప్రాముఖ్యతతో పాటు నియమ నిష్ఠలపై భక్తులకు వివరంగా తెలియజేస్తూ ఆశీర్వచనం అందించారు.ఈ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం అన్నదానం, భజనలు ఏర్పాటు చేశారు. పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొని నిర్వాహకులను అభినందించారు. ఈ ఇరుముడి కార్యక్రమం భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్తేజాన్ని నింపిందని నిర్వాహకులు తెలిపారు.

# సర్పంచ్ అభ్యర్థిగా పోటీకి సిద్ధం రామకృష్ణ



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మల్దకల్ నందు మంగళవారం పెద్దొడ్డి గ్రామానికి చెందిన సింగల్ విండో డైరెక్టర్ రామకృష్ణ నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ: పెద్దొడ్డి గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో జనరల్ ప్రకటించడంతో గ్రామానికి సేవలు అందించడానికి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. గ్రామ అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు. ఈ ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. గ్రామ ప్రజలు ఆలోచించాలని సూచించారు. గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, మరుగుదొడ్లు, త్రాగునీరు, విశాలమైన క్రీడ ప్రాంగణాల కోసం కృషి చేస్తానని వాగ్దానం చేశారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉండి నెరవేరుస్తానని తెలిపారు. గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని రామ కృష్ణ విజ్ఞప్తి చేశారు.

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం




కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో రేపు ఆటల పోటీలుప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 2/ కొత్తగూడెం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా, కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో దివ్యాంగుల కోసం రేపు (డిసెంబర్ 3, బుధవారం) ఆటల పోటీలు నిర్వహించడానికి ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి.ఈ నేపథ్యంలో, కొత్తగూడెం ఏరియా జీఎం ఎం. షాలేం రాజు 2025 డిసెంబర్ 2మంగళవారం సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. 3వ తేదీ మంగళవారం నిర్వహించబోయే కార్యక్రమానికి సంబంధించిన అన్ని పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.డిసెంబర్ 3, 2025 (బుధవారం), ఉదయం 10:00 గంటలకు.రుద్రంపూర్ ఆర్‌సీఓఏ క్లబ్. కొత్తగూడెం ఏరియాలోని దివ్యాంగ ఉద్యోగులు మరియు ఆ ఏరియా పరిధిలోని దివ్యాంగ పిల్లలు.ఈ ఆటల పోటీల నిర్వహణ ద్వారా దివ్యాంగులలో ఉత్సాహం నింపాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా, జీఎం ఎం. షాలేం రాజు దివ్యాంగ ఉద్యోగులను, వారి పిల్లలను అధిక సంఖ్యలో పాల్గొని, ఈ క్రీడా వేడుకను విజయవంతం చేయాలని కోరారు.



# రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల లో దామ పద్మావతి లక్ష్మీ నారాయణ, పెదొడ్డి గ్రామంలో రెడ్డప్ప ,మద్దెలబండ రాంబాబు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి గా బీజేపీ బలపరచిన అభ్యర్థి నామినేషన్ వేయడమైనది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ జోగులాంబ గద్వా ల జిల్లా అధ్యక్షుడు రామాంజనే యులు మాట్లాడుతూ..గ్రామాల్లో సిసి రోడ్లు, వీధి లైట్లు,వైకుంఠ ధామాలు ,రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనాలు, మరుగుదొడ్లు ఇలా అన్ని కేంద్ర ప్రభుత్వం నిధులతోనే అభివృద్ధి జరుగుతున్నాయని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది.రోడ్లు చెడిపో యాయి, నీటి సమస్యలు ఎక్కు వయ్యాయి, డ్రైనేజ్ వ్యవస్థ పూర్తిగా దెబ్బతింది.కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను కూడా సరైన రీతి లో వినియోగించడంలో విఫల మైంది.ఈ కార్యక్రమంలోజిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ ,మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి,దామ వెంకటేష్, వీరన్న గౌడ్, తిమ్మప్ప వడ్డెంబాయ్, సి. లక్ష్మన్నా,, స్వామిదాస్, హనుమంతు ,లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన పూడూరు గ్రామ మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు

పార్టీ కండువా కప్పి,పార్టీలోకి ఆహ్వానించిన మాజీ జడ్పీటీసీ బిబాసు శ్యామల హనుమంతు నాయుడు గద్వాల నియోజకవర్గం గద్వాల మండలం పూడూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పం చులు,ఎంపీటీసీలు మరియు 50 మంది ముఖ్య నాయకులు బిఆర్ ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సంద ర్భంగా గద్వాల పట్టణంలోని బాసు హనుమంతు నాయుడు స్వగృహం నందు వారికి మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు పార్టీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించి,వారికి శుభాకాంక్షలు తెలిపారు.అదే విధంగా,స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారు:మాజీసర్పంచులుఈశ్వర్‌నాయుడు,లక్ష్మీకాంత్‌రెడ్డి,మాజీఎంపీటీసీభాస్కర్గౌడ్,ఎస్సీ.ఏకోపు ,రఘునాయుడు,ఎల్కూర్‌నరసింహులు,వెంకటేష్,గంగన్న,జంగంపల్లినరేందర్,నాగేష్,దాసు,తెలుగుపరుష,గొల్లనరసింహులు,వడ్లకృష్ణ,సాకలిశేఖర్,ఎస్సీశేఖర్,అశోక్,ఎస్.సి.తిమ్మన్న,వడ్డేరాముడు,గోపాల్,ఈడిగాశంకర్గౌడ్,వడ్డేఆంజనేయులు,గణేష్ మరియు ముఖ్య నాయకులు తదితరులుఈకార్యక్రమంలోపూడూరుఅంజి,చింతరేవులలక్ష్మిరెడ్డి,మునిమౌర్య,అశోక్,తిమ్మప్ప, మనోహర్,ఆంజనేయులు,రవి,వీరేష్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న బత్తుల సిద్దేశ్వర్

-తెలంగాణ రాజ్యాధికార రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న- ప్రజా గొంతుక డెస్క్ (డిసెంబర్ 2):బీసీ సమాజానికి 42% రిజర్వేషన్ ఇవ్వాలనే డిమాండ్‌తో నిస్వార్థంగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న బత్తుల సిద్దేశ్వర్ గారిని ఈరోజుతెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న గారు,వర్కింగ్ ప్రెసిడెంట్ సుధగాని హరిశంకర్ గౌడ్ గారు, రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ కొమ్ముల ప్రవీణ్ రాజ్ ప్రత్యేకంగా వారిని కలసి పరామర్శించారు.బీసీ సమాజ హక్కుల కోసం సిద్దేశ్వర్ చేపట్టిన ఈ ఉద్యమాన్ని గౌరవిస్తున్నా మని,వారి సంకల్పం వెనుక ఉన్న బాధను ప్రభుత్వం వినాల్సిన అవసరం ఉందని మల్లన్న గారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.అదే సమయంలో,సిద్దేశ్వర్ గారి ఆరోగ్యం రోజురోజుకూ క్షీణిస్తుందనే ఆందోళనను వ్యక్తం చేస్తూడాక్టర్లతో ప్రత్యక్షంగా మాట్లాడి వైద్య నివేదికలు, ఆరోగ్య స్థితిగతులు పూర్తిగా తెలుసుకున్నారు.దీక్ష సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా సూచనలు ఇచ్చారు.సమాజ హక్కుల కోసం నిలబడిన ప్రతి ఒక్కరికి మా పార్టీ అండగా ఉంటుందని,నీ పోరాటం ఒంటరిది కాదు%ౌ% సమానత్వం కోసం నువ్వు చేసే ప్రతి అడుగు మా బాధ్యత”అని మల్లన్న గారు ధైర్యం చెప్పారు.

# త్రిపురారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా...బైరం లక్ష్మీ కృష్ణ నామినేషన్



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్:ప్రజా గొంతుక న్యూస్:డిసెంబర్:02 నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం త్రిపురారం గ్రామపంచాయతీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బైరం లక్ష్మి, కృష్ణ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్, తెలంగాణ రాష్ట్ర మాజీ చైర్మన్ రామచంద్రనాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి అయిన బైరం లక్ష్మి. మాట్లాడుతూ ఒక్కసారి అవకాశం ఇవ్వండి. అభివృద్ధి ఏందో చూపిస్తా. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సమస్యలపై పోరాడుతా అంటూ మరెన్నో గ్రామం అభివృద్ధి పనులు తోడ్పడుతూ అంటూ ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలందరూ కలిసి అభ్యర్థికి మద్దతు తెలిపారు.

# పోలింగ్ ఏర్పాట్లు పరిశీలించిన వరంగల్ సెంట్రల్‌జోన్‌డీసీపీడి. కవిత



ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి:ధర్మసాగర్ మండలం గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ డి. కవిత స్వయంగా పరిశీలించారు. మంగళవారం దేవునూరు, ధర్మసాగర్ గ్రామాల పంచాయతీ కార్యాలయాలకు చేరుకున్న ఆమె, నామినేషన్ స్వీకరణ వ్యవహారంపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.ఎన్నికల నేపథ్యంలో చట్టసమస్యలు తలెత్తకుండా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి అలసత్వం జరగకూడదని డీసీపీ కవిత ఆదేశించారు.తదుపరి ధర్మసాగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఆమె, రికార్డులను పరిశీలించి, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. న్యాయపరంగా, విధి నిర్వహణలో ఎలాంటి లోపాలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎన్నికల నిర్వహణలో పోలీసులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డీసీపీ ప్రత్యేకంగా ఆదేశించారు...

# హలో ఉద్యమకారుడా చలో ఎల్బీనగర్ చౌరస్తా



ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్) ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న మాట్లాడుతూ తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంతాచారి 16వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి ఉద్యమకారులంతా శ్రీకాంతాచారి ఉద్యమ స్ఫూర్తి పాదయాత్ర ను అలకాపురి చౌరస్తా నుండి ఎల్బీనగర్ చౌరస్తాలోని శ్రీకాంతాచారి విగ్రహం వరకు పాదయాత్రను నిర్వహిస్తారని ఈ పాదయాత్రలో అన్ని పార్టీలకు సంబంధించిన నాయకులు పాల్గొని శ్రీకాంతాచారి కి నివాళులర్పించి ఈ వర్ధంతిని ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తారని తొలి దశ మలిదశ ఉద్యమకారులకు ఇప్పటివరకు న్యాయం జరగలేదని ఇకనైనా ఈ ప్రభుత్వం గ్రహించి ఉద్యమకారుల గూర్చి చర్చించి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేనియెడల తిరుగుబాటు తప్పదని ఉద్యమకారులకు ఉద్యమాలు చేయడం వెన్నతో పెట్టిన విద్యని ఆయన ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.



# వలిగొండ సర్పంచ్ కి స్వతంత్ర

## అభ్యర్థిగా నామినేషన్ వేసిన వెంకట్ రమణ

వలిగొండ డిసెంబర్ 2 ప్రజా గొంతుక ప్రతినిధి మండల కేంద్రానికి చెందిన విద్యావంతుడు మైసోల్ల వెంకట్ రమణ వలిగొండ గ్రామ సర్పంచ్ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా మంగళవారం వలిగొండ క్లస్టర్ లోని రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు అంతేకాకుండా తన వంతు గా గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని గ్రామంలోని ఓటర్లు నాకు ఓటు వేసి గెలిపిస్తే నిస్వార్థంగా సేవ చేస్తానని ఈసందర్భంగా తెలిపారు



# బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా తోట రజిత రాజమల్లు,

ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట (డిసెంబర్02)శాయంపేట మండలంలోనికొత్తగాట్టు సింగారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా తోట రజిత రాజమల్లును ఎంపిక చేసినట్టు గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా సిరికొండ మధుసూదనచారి ని మర్యాదపూర్వకంగా కలిసి సర్పంచ్ అభ్యర్తి,వార్డు సభ్యులకు మీయొక్క మద్దతు ఇవ్వాలని కోరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. వివరించి చెప్పారు.

# నామినేషన్ కేంద్రాల పరిశీలన




జిల్లా సాధారణ పరిశీలకుడు సర్వేశ్వర్ రెడ్డిప్రజా గొంతుక డిసెంబర్ 2 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పరిశీలించేందుకు జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు వి సర్వేశ్వర్ రెడ్డి మంగళవారం ములకలపల్లి,అన్నపురెడ్డిపల్లి మండలాలలోని పలు నామినేషన్ కేంద్రాలను సందర్శించారు.ఈ సంబంధిత మండలాల్లో నామినేషన్ల స్వీకరణ పద్ధతి,అందుబాటులో ఉన్న సౌకర్యాలు,రికార్డుల నిర్వహణ,సిబ్బంది హాజరు వంటి అంశాలను ఖచ్చితంగా పరిశీలించిన పరిశీలకుడు,అభ్యర్థులు మరియు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిష్పక్షపాత వాతావరణంలో నామినేషన్ కార్యక్రమాలను కొనసాగించాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఆయన ములకలపల్లి మండల పరిధిలోని సీతారాంపురం,ములకలపల్లి,జగన్నాథపురం గ్రామ పంచాయతీలను,అలాగే అన్నపురెడ్డి పల్లి మండలంలోని అన్నపురెడ్డిపల్లి,నరసాపురం,పెద్దిరెడ్డిగూడం గ్రామ పంచాయతీలను సందర్శించి నామినేషన్ కేంద్రాల్లో జరుగుతున్న పనితీరును సమీక్షించారు.ప్రజాస్వామ్య ప్రక్రియను మరింత బలోపేతం చేసే దిశగా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు.ఈ పరిశీలనలో సంభంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భీమ్ ఆర్మీ సైన్యాన్ని ప్రతి కార్యకర్త బలోపేతం చేయాలి

-గద్వాల జిల్లాలోనీ అన్ని గ్రామం లో ముందుకి తీసుకువెళ్లాలి - జిల్లా నాయకులు బల్గేర మోజెష్ భీమ్ ఆర్మీ నీ జోగులాంబ గద్వాల జిల్లాలోని అన్ని గ్రామాలలో చైతన్యవంతం చేయాలని జిల్లా నాయకులు బల్గేర మోజేష్ అన్నారు. మన జిల్లాలో 13 మండలాలలో ఇల్లు గడపగడప ఆర్మీ గురించి అవగాహన ప్రతి ఒక్కరికి ఉండాలని ఆయన సూచించారు.భీమ్ ఆర్మీ గద్వాల జిల్లా నాయకులు బల్గేర మోజెష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# దామర కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా సాతిరి శ్రీధర్ రావు




(ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్) చౌటుప్పల్ మండములోని దామర గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా సాతిరి శ్రీధర్ ను మండల,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టి నిర్ణయంతో ప్రకటించారు.సర్పంచ్ అభ్యర్థి శ్రీధర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పనిచేస్తున్నానని దానికి ప్రతిఫలంగా మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులతో మండల,గ్రామ పెద్దలు నాయకులు కార్యకర్తలు నాపై వున్న నమ్మకంతో సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించడం జరిగింది.ఈ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజెశారు. ఒక యువకుడిగా,విద్యావంతునిగా గ్రామ సమస్యల మీద అవగాహన వున్న వ్యక్తినని గ్రామానికి సేవ చేయడానికి ఒక అవకాశం ఇవ్వగలరని గ్రామ ప్రజలను కోరారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి నిరంతరం కష్టపడుతానని దామర గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి సర్పంచ్ గా అధిక మెజారీటితో గెలిపించగలరని వేడుకున్నాడు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం03
డిసెంబర్2025

# సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయమే లక్ష్యం

పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వరకాంతం జంగారెడ్డిప్రజా గొంతుక న్యూస్:(చౌటుప్పల్) చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమావేశం గ్రామ శాఖ అధ్యక్షులు బొమ్మ మైసయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో సర్పంచ్ అభ్యర్థిగా సురుగు గౌరీ శ్రీనివాస్ ను గ్రామ కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవంగా ప్రకటించడం జరిగింది. సురుగు గౌరీ శ్రీనివాస్ మాట్లాడుతూ నన్ను సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికకు సహకరించిన మండల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజెశారు.మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి నిరంతరం ప్రజల్లో ఉండి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాకు గ్రామప్రజలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని గ్రామ ప్రజలను వేడుకున్నారు.నాకు ఒక్కసారి సర్పంచ్ గా అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. గ్రామ సమస్యలపైన స్కూల్ విషయాలపైన,గ్రామ అభివృద్ధి పైన అనేక విషయాలా పై అవగాహన ఉన్నవాదని మన కాంగ్రెస్,ప్రభుత్వం ,మన ఎమ్మెల్యే అన్ని రకాలుగా మన గ్రామాన్ని అభివృద్ధి చేసుకునుటకు మంచి అవకాశమున్నదని తెలిపారు.గ్రామ శాఖ అధ్యక్షులు బొమ్మ మైసయ్య మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నాయకులు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాల్సిన అవసరాన్ని పార్టీ శ్రేణులకు సూచించారు.నాయకులు వరకాంతం జంగారెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయిలో కాంగ్రెస్ శక్తి మరింత బలోపేతం కావాలంటే ప్రతి కార్యకర్త బాధ్యతగా ముందుకు రావాలని ఆయన పేర్కొన్నారు. కార్యకర్తలకు ముఖ్య సూచనలు చేశారు.కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి సురుగు గౌరీ శ్రీనివాస్ ను గెలిపించుకొని గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరేలా కృషి చేయాలి.ప్రజలతో మమేకమై పార్టీ సర్పంచ్, వార్డ్ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు.ఐక్యతతో ముందుకు సాగితే కాంగ్రెస్ విజయం ఖాయమని అన్నారు.ప్రజల విశ్వాసమే పార్టీ బలమని,గెలుపే మన లక్ష్యమని హితవు పలికారు.సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించేలా ప్రతి కార్యకర్త తన వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నది,మనకు మన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అండదండలు పుష్కలంగా ఉన్నాయని సర్పంచ్ అభ్యర్థిని మరియు వార్డు సభ్యులను అత్యధిక మెజారీటితో గెలిపించు కుందామని ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వరకాల మహేందర్ గౌడ్ మాజీ ఉప సర్పంచ్, వరకాంతం రంగా రెడ్డి సురుగు శ్రీనివాస్, బొమ్మ సాలయ్య కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు పన్నాల రాజురెడ్డి, ఏనుగ నర్సి రెడ్డి పనుమటి శివా రెడ్డి సురుగు మల్లేష్ బొంగు సాయి,బదుగు లక్ష్మి మల్కాపురం సుగుణమ్మ సిలివేరు లింగస్వామి ఆదిమూలం శ్రీను సురుకంటి రవీందర్ రెడ్డి డబ్బికార్ ఈశ్వర్ జమ్మళ్ల రాములు రామాచారి శ్రీశైలం లింగస్వామి కుంటి గణేష్ అంజయ్య బలుగురి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.









## కాంగ్రెస్ పార్టీ బలపర్చిన కాశివారిగూడెం గ్రామపంచాయతీ రెండవ వార్డు ఏకగ్రీవం ఎన్నిక...

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:02నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలం కాశివారిగూడెం గ్రామ పంచాయతీ రెండవ వార్డు ఏకగ్రీవం చేసుకున్నారు, షేక్ నాగుల్ మీరా ఆధ్వర్యంలో షేక్ లతీఫ్ వార్డు నెంబర్ గా కైవసం చేసుకోవడం జరిగినది గ్రామ పెద్దలు షేక్ చిన్న ఇమామ్ ఆధ్వర్యంలో ఈ ఏకగ్రీవం జరిగినది

# గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం..

## ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటాం.

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**
ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి ప్రజల కష్టాలు తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తామని నారాయణపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థి పొన్నాల స్రవంతి కల్లూరి అనిల్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజర్వేషన్ల భాగంగా ప్రజలకు సేవ చేసే అవకాశం వచ్చినందున సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగిందని ప్రజలు ఒక్క అవకాశం కల్పిస్తే సర్పంచిగా గెలిచి గ్రామ అభివృద్ధి లక్ష్యం కృషి చేస్తామని అన్నారు. గ్రామ అభివృద్ధికి రావలసిన నిధుల కోసం ప్రభుత్వంతో పోరాడి నిధులు తీసుకువచ్చి గ్రామంలో సమస్యలు లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలు వచ్చిన ఈ అవకాశాన్ని మీ ఓటు వేసి గెలిపించాలని కోరారు.





## చలపర్తి గ్రామ సర్పంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కోటగిరి భాస్కర్ నామినేషన్

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండల కేంద్రంలోని చలపర్తి గ్రామ సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోటగిరి భాస్కర్ వార్డు మెంబర్లు 8 మంది శివాజీ నగర్ గ్రామపంచాయతీలో నామినేషన్ వేశారు ఈ నామినేషన్ల ప్రక్రియ చలపర్తి మండల రెవెన్యూ అధికారి ఉదయ్ కుమార్ గ్రామపంచాయతీ కార్యదర్శి కావ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ నామినేషన్ ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నామినేషన్ కార్యక్రమంలో విజయవంతం చేశారు



ప్రజా గొంతుక న్యూస్ నల్లబెల్లి

కొండాపూర్ గ్రామపంచాయతీ సర్పంచి అభ్యర్థిగా నామినేషన్ వేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అబ్బర బోయిన లలిత సురేష్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## అభివృద్ధిలో మార్పు తీసుకొస్తా..

### నామినేషన్ వేసిన చింతల వెంకటయ్య




ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ప్రజలు ఓటు వేసి గెలిపిస్తే బచ్చన్నపేట గ్రామంలో అభివృద్ధిలో మార్పు తీసుకువస్తానని చింతల వెంకటయ్య అన్నారు. బచ్చన్నపేట క్లస్టర్ వద్ద నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బచ్చన్నపేట గ్రామంలో అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తానని తెలియజేశారు.గ్రామంలోఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి ఏ సమస్య ఉన్న తెలుసుకుని పరిష్కరిస్తానని, అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వంతో నిధులు తీసుకువస్తానని గ్రామంలో ప్రజలకి ఏ ఆపద ఉన్న అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రజాసేవ చేయడానికి ఒక్క అవకాశం కల్పించాలని మీ ఓటే నా గెలుపుకు నాంది అని గెలిపించాలని ప్రజలను వేడుకున్నారు.



## కొన్నే సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థిగా విద్యావంతురాలు పసుల మేఘమాల నామినేషన్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంలోని, కొన్నే గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి విద్యావంతురాలు పసుల మేఘమాల రాముల అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. జనగామ డిసిసి అధ్యక్షులు లకావత్ ధన్వాంతి, ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ,రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి గ్రామ కార్యకర్తల ప్రజల నిర్ణయం మేరకు విద్యావంతురాలు పసుల మేఘమాల రాములు ను కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించారు. ప్రజల అభివృద్ధి, గ్రామ ప్రగతి లక్ష్యంగా ముందుకు సాగేందుకు సిద్ధమయ్యానని ఆమె తెలిపారు.గ్రామంలో పలు సమస్యలపై తనకున్న అవగాహనతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. పరిశుభ్రత%-%పచ్చదనం, తాగునీటి సమస్యల పరిష్కారం, వృద్ధులకు,మహిళలకు, నిరుపేద కుటుంబాలకు, ప్రభుత్వ పథకాల సద్వినియోగం వంటి అంశాలు తన ప్రాధాన్య కర్తవ్యాలుగా పేర్కొన్నారు.సామాజిక సేవే తమ కుటుంబ పునాది అని, అదే ఆత్మీయతతో గ్రామ ప్రజలు నమ్మకం ఉంచితే మరింత సేవ చేసే అవకాశం దక్కుతుందని పసుల మేఘమాల రాములు నమ్మకం వ్యక్తం చేశారు. గ్రామంలోని స్థానికులు ఆమె అభ్యర్థిత్వాన్ని స్వాగతించడంతో ఎన్నికల వేడి మరింత పెరిగింది.